### వ్యవసాయ రంగ అభివృద్ధికి

# తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంది




## వ్యవసాయశాఖా మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

రామచంద్రాపూర్, మేజర్‌న్యూస్: వ్యవసాయ రంగానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం నాడు ఇక్రిసెట్‌లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రైతాంగాన్ని అభివృద్ధి పరిచేందుకు చేపడుతున్న ముఖ్యంగా చిన్నకారు రైతుల అభ్యున్నతికి సీఎం ఎంతో కృషి చేస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందేలా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా రైతులు పండించిన విత్తనాలను ఇతర రాష్ట్రాలకే కాకుండా ఇతర దేశాలకు ఎగుమతి చేస్తే మరింత లాభాలు అర్జిస్తారని అందుకు తగిన ప్రణాళిక రూపొందించామన్నారు. ప్రతి 10ఎకరాలలో సాయిల్‌టెస్ట్ చేపట్టి ప్రతి రైతుకు సాయిల్ హెల్త్ కార్డులు అందజేస్తామన్నారు. గత పదేళ్లుగా రైతాంగ అభివృద్ధి కోసం ఏ ప్రభుత్వం ఆలోచించలేదని ఆయన అన్నారు. పది సంవత్సరాలుగా ప్రభుత్వ సీడ్ ఫామ్స్ నిద్రావస్తలో ఉన్నాయని దీనివల్ల రైతాంగం ఎంతో నష్టాల్లో కూరుకుపోయిందన్నారు. గతంలో జరిగిన నివారణ చర్యలకై రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇక్రిసెట్ డైరెక్టర్, శాస్త్రవెత్తలు తదితరులు పాల్గొన్నారు.